# కె.ఎస్.ఇ.ఇ.బి., మల్లేశ్వరం, బెంగళూరు

## ఎస్.ఎస్.ఎల్.సి. ప్రథమ భాష - తెలుగు

## మాదరి ప్రశ్నా పత్రం-1 (2015)

### ప్రస్తుత ప్రైవేట్ అభ్యర్థులకు (నూతన పఠ్యక్రమ)

అంకములు: 125 　　　　　　　　　　　　　　　　　　సమయం : 3 గంటలు 15 నిమిషాలు

మొత్తం ప్రశ్నలు: 64 　　　　　　　　　　　　　　　　　　కోడ్ : 04ఎల్

## Part-A (92 అంకములు) (గద్య, పద్యభాగములు)

**కింది ప్రశ్నలకు ఒక వాక్యములో సమాధానములు రాయండి** 　　　　　　　　**16 × 1 = 16**

1. అన్నదాత అంటే ఎవరు?
2. నవ బృందావనం ఎక్కడ ఉంది?
3. త్రిజట దూరంగా ఎందుకు నిద్రించింది?
4. వజ్రనాభుడు ఎవరివల్ల వరాలు పొందాడు?
5. దుష్యంతుని భార్య ఎవరు?
6. భాస్కర శతక కర్త ఎవరు?
7. రైతును మేలుకొలిపే అలారం గడియారం ఏమిటి?
8. ఈ ప్రపంచంలో నిస్వార్థ జీవులెవరు?
9. ఆంగ్లంలో సామెతను ఏమంటారు?

www.careerindia.com

10. రాయల ఆస్థానం పేరేమిటి?

11. కంబార ఎక్కడ జన్మించారు?

12. తండ్రిమాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు?

13. పాండుకుమారులు ఎవరింట పెరిగారు?

14. మొట్ట మొదటి భారతీయ విమాన చోదకుడెవరు?

15. ఎలాంటి చావును పొందాలని ఆవు అన్నది?

16. పాండవాంగన ఎవరు?

**కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి** **$16 \times 2 = 32$**

17. రైతు క్షేత్ర లక్ష్మిని సేవించే తీరు తెల్పండి.

18. గంగా తుంగలు ఏవిధంగా సమాన గౌరవాన్ని పొందాయి?

19. ఇరులు నరులకు ఏవిధంగా మరులు కల్పిస్తాయి?

20. తల్లి మాటలు విని కర్ణుడు ఏమని సమాధానమిచ్చాడు?

21. మితవ్యయాన్ని ఎలాంటి వ్యక్తి సాధించగలడు?

22. అమెరికాలో కల్పన విద్యాభ్యాసాన్ని గురించి రాయండి.

23. సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు?

24. ఆయుస్సులో వారికి కావలసినవి ఆధునిక సౌకర్యాలు కావు-మరేవి?

25. రాయలు యోధులను చూచి ఏమన్నాడు?

26. సద్గుణాఢ్యుని స్వభావం ఎలాంటిది?

27. కశ్యపుడు ఇంద్రుని ఆపదను ఎలా గట్టెక్కించాడు?

www.careerindia.com

28. ఫల్గునుడు ఎలాంటి భాదలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు?

29. వైద్యానికి సంబంధించిన సామెతలను తెలపండి?

30. కంబార ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేపట్టాడు?

31. భీముని గర్భగోళంలో విషం ఎలా హరించింది?

32. స్వయం ఉపాధి కల్పనలోని దశలెన్ని? అవిఏవి?

**కింది వానికి సందర్భములను వివరించండి** **6 × 3 = 18**

33. చరణ ముద్రలు దాల్చు నీ పరిసరములు.

34. తమ్ములేల తచ్ఛీల మతిక్రమింతురు.

35. అతని మీదనే ఈతని కెక్కువ ఈసు.

36. శరీర మాద్యంఖలు ధర్మసాధనమ్.

37. వనధి లోపల లంకవడి గూలగంటి.

38. దేశ భాషలందు తెలుగులెస్స అనునానుడి ఎరుగరా!

**కింది కవులను గూర్చి స్థలము, కాలము, రచనాదులను తెల్పండి** **2 × 3 = 6**

39. ఎఱ్ఱాప్రగ్గెడ.

40. దేవుల పల్లి రామానుజరావు.

www.careerindia.com

**కింది ఒక పద్యమును పాదభంగం లేకుండా రాయండి** **1 × 4 = 4**

41. ఆకాశంబును భూమియున్ ..................

....................................... భక్త చింతామణీ!

లేదా

చులకన జలరుహ తంతువు .....................

....................................... కుమారా!

**కింది పద్యమును చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి** **1 × 4 = 4**

42. సహజ కవచ కుండల దీప్త చారుమూర్తి

వైచు, హస్తినాపురవీధి అరుగునపుడు

చూచు చుండియు, తనమోము చూపలేక,

నేటి కిచ్చట నీ మాత నిలిచియుండె!

ప్రశ్నలు

1. సహజ కవచ కుండలములు కలిగినదెవరు?
2. ఈయన ఏపుర వీధులలో తిరిగేవాడు?
3. పుర వీధులలో తిరుగుతున్నా తనముఖాన్ని ఇతనికి చూపనిదెవరు?
4. సహజ కవచ కుండల చారు మూర్తి తల్లి ఎవరు?

www.careerindia.com

**ఏవైన రెండు ప్రశ్నలకు 8-10 వాక్యాలలో జవాబులు రాయండి** **2 × 4 = 8**

43. 'నవ బృందావనం' విశేషాలను వివరించండి.

లేదా

ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేమిటి?

44. వృద్ధ మాతాపితల వల్ల కలిగే ప్రయోజనమేమిటి?

లేదా

తెలుగు సీమలోని రైతు సాంస్కృతిక జీవితంలోని ప్రత్యేకతలు ఏమిటి?

**45. కింది గద్యమును చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి** **1 × 4 = 4**

రాజ్యము ధృతరాష్ట్రునిది. అతడు పుట్టంధుడగుట వలన అతని మాఱుగా తమ్ముడు పాండుడు రాజైనాడు. అతడన్నగారి యెడల భయభక్తులు కలిగి, అన్ని వ్యవహారములు అన్నగారిపేరనే నడుపుచు అతనియభిమతమును, ప్రజలలో మంచిపేరును సంపాదించుకొన్నాడు. రాజ్యమభివృద్ధికి తెచ్చినాడు. ధర్మజాదులు చిన్నవారుగానున్నప్పుడే పాండుడు పరలోక గతుడైనాడు.

ప్రశ్నలు

1. రాజ్యము ఎవరిది?
2. పుట్టంధుడు ఎవరు?
3. తన అన్నగారి పేరనే వ్యవహారములు నడిపించేదెవరు?
4. ప్రజలలో ఎవరు మంచి పేరును సంపాదించుకున్నారు?

www.careerindia.com

## Part-B (20 అంకములు) (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)

**కింది ప్రశ్నలకు నాలుగు జవాబులు ఇవ్వబడినది. సరియైన జవాబులను ఎన్నుకొని ఇచ్చిన స్థలంలో క్రమాక్షరముతో జవాబును రాయండి.** **10 × 1 = 10**

46. ఆదర + అభిమానములు – ఆదరాభిమానములు – ఏసంధియగును?

(ఎ) గుణసంధి (బి) సవర్ణదీర్ఘ సంధి

(సి) యణాదేశ సంధి (డి) వృద్ధి సంధి

47. చదువు సంధ్యలు – ఏ సమాసమగును?

(ఎ) తత్పురష (బి) కర్మ ధారయ

(సి) ద్విగు (డి) ద్వంద్వ

48. పుడమి, ధరిత్రి - పదాలకు పర్యాయపదములనిచ్చు పదం

(ఎ) ఆకాశం (బి) అంబరం

(సి) భూమి (డి) గగనం

49. వనధి - అర్థాన్ని తెలపండి

(ఎ) సముద్రం (బి) తోట

(సి) అడవి (డి) కొండ

50. మ, స, జ, స, త, త, గ - అనుగణాలు ఏ పద్యానికి చెందినవి.

(ఎ) ఉత్పలమాల (బి) చంపకమాల

(సి) శార్దూలం (డి) మత్తేభం

51. 'వేడుక' పదానికి రూపాంతరం

(ఎ) వేడ్క (బి) వాడుక

(సి) వేడిక (డి) వాడిక

www.careerindia.com

52. కన్నడం – ఈ పదం ఏ గణమగును?

(ఎ) త గణం (బి) ర గణం

(సి) మ గణం (డి) భ గణం

53. లేఖకు ప్రాణం

(ఎ) స్థలం (బి) సంబోధన

(సి) తేది (డి) చిరునామ

54. భారత భాగములను ఏమని పిలుస్తారు?

(ఎ) పర్వములు (బి) కాండములు

(సి) సర్గలు (డి) ఉపనిషత్తులు

55. సుమిత్రయుక్క తనయుడు – వ్యుత్పత్త్యర్థమునిచ్చు పదం

(ఎ) రాఘవుడు (బి) సౌమిత్రి

(సి) భరతుడు (డి) శత్రుఘ్నుడు

**కింది సంబంధ పదాలను రాయండి** **4 × 1 = 4**

56. శ్రీ-సిరి; గుణం - ..................

57. పవిత్రం × అపవిత్రం; ధర్మం × ..................

58. ఆ, ఈ, ఏలు-త్రికములు; ఏ.ఓ. అర్లు ....................

59. పేర్లను తెలుపునది = నామవాచకం; పేర్లకు బదులుగావాడునది ............

www.careerindia.com

60. కింది **అలంకారము**ను వివరించండి 1 × 3 = 3

ఈ పంపా సరోవరం విస్తారమైన పద్మాల కాంతి చేత

మృదువైన రతనాల కంబళము వలె కనపడుచున్నది

61. కింది పద్యమునకు గురులఘువులు గుర్తించి ఏ పద్య పాదమో తెల్పి లక్షణాలను రాయండి.
1 × 3 = 3

చదువదియెంత గల్గిన రసజ్ఞతయించుక చాలకున్న నా

## Part-C (13 అంకములు) (సామెత, లేఖ, వ్యాసం)

62. కింది వానిలో ఒక **సామెతను** వివరించండి 1 × 3 = 3

* 'పేదవాని కోపం పెదవికి చేటు'
* 'సాధనమున పనులు సమకూరు ధరలోన'
* 'పరుల సొమ్ము పాపిష్ఠి సొమ్ము'

63. నీవు చూసిన విహారయాత్రా విశేషాలను వివరిస్తూ మిత్రునికి **లేఖ.** 1 × 5 = 5

లేదా

మీ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవాన్ని వివరిస్తూ సోదరికి **లేఖ.**

64. కింద యిచ్చిన వాటిలో ఒక దానికి **వ్యాసం** రాయండి 1 × 5 = 5

వార్తా పత్రికలు

విద్యార్థులు - సంఘసేవ

పర్యావరణ - పరిరక్షణ

* * *

www.careerindia.com